

19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,17 డిశంబర్ 2025

8 పేజీలు


## రాష్ట్రంలో మొదటి సారిగా
# 22ఎ కేసుల పరిష్కారంపై ప్రత్యేక వేదిక

- దేవాదాయ భూములు వంటి వాటిని 1 లేదా 2 వారాలలో పరిష్కారానికి చర్యలు
- 22ఎ భూ సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల





**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోనే మొదటిసారిగా ఏలూరు జిల్లాలో 22ఎ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకపరిష్కారకార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఏలూరు జిల్లా మార్గదర్శకం అవుతుందని రాష్ట్రపౌర సరఫరాల శాఖ,జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్లమనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం 'మెగా 22ఎ భూ సమస్యల పరిష్కారవేదిక' కార్యక్రమంలో పాల్గొని ప్రజలు, రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి,వాటి పరిష్కారానికి అక్కడికక్కడే చర్యలు తీసుకున్నారు.మంత్రితోపాటుజిల్లాకలెక్టర్ కె. వెట్రిసెల్వి, జేసి భిషేక్‌గౌడ,శాసనసభ్యులుచింతమనేని ప్రభాకర్, డా.కామినేని శ్రీనివాస్,పత్సమట్ల ధర్మరాజు, ప్రభృతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన రాజకీయ కక్షల కారణంగా రాష్ట్రంలో 22ఎ భూసమస్యలు అతిపెద్ద సమస్యగా రూపొందాయని, ప్రైవేట్ భూములను కూడా ఉద్దేశ్యపూర్వకంగా 22ఎ జాబితాలో చేర్చారని, గత ప్రభుత్వ నేతలకు అనుకూలంగా లేని వారి భూములను 22ఎ, చుక్కలు భూములు వంటి వివాదాస్పద భూముల జాబితాలో చేర్చారన్నారు. దీనికారణంగా సామాన్య ప్రజలు తీవ్రఇబ్బందులు

- తరువాయి 2లో..

### 22ఎలో
### 1199 భూ సమస్యలు -
### 1147 కేసులు పరిష్కారం

**- జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా 22ఎ భూ సమస్యల పరిష్కారంలో రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ,జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఏలూరు కలెక్టరేట్లో మంగళవారం 'మెగా 22ఎ భూ సమస్యల పరిష్కార

- తరువాయి 2లో..

## టిడ్కో ఇళ్ల నిర్మాణాలు
# వేగవంతం చేయాలి

- లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం కావాలి
- పురపాలక సంఘాలలో స్వచ్ఛతకు కమిషనర్లు శ్రద్ధ తీసుకోవాలి





**భీమవరం,మేజర్‌న్యూస్:** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మంగళవారం భీమవరం,తాడేపల్లిగూడెం,పాలకొల్లు, తణుకు పురపాలక సంఘాల పరిధిలోని టిడ్కో ఇళ్లనిర్మాణాల ప్రగతిపై మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పన వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

- తరువాయి 2లో..

## రూ.2లక్షల నగదు సొమ్ము అప్పగించిన
## జిల్లా ఎస్‌పి ప్రతాప్ కిషోర్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ ఆదేశాలతో రికవరీ చేసిన బంగారాన్ని తిరిగి బాధితులకు అప్పగించే కార్యక్రమం పోలీసలు స్పెషల్ డ్రైవ్‌గా చేపట్టారు. ఏలూరు ,జంగారెడ్డి గూడెం, పోలవరం, నూజివీడు సబ్‌డివిజన్ పరిధిలో ఇప్పటివరకు ఆయా పోలీస్ స్టేషన్లలో దొంగతనాలలో ఇప్పటివరకు బాధితులు పోగొట్టు కున్న బంగారాన్ని పోలీసులు రికవరీ చేశారు. పోలీసులే స్వయంగా బాధితుల ఇళ్లకు వెళ్లి వారు పోగొట్టుకున్న బంగారాన్ని స్వయంగా సంబంధిత అధికారులు అప్పగిస్తున్నారు. కాగా బంగారం ఇస్తామని నమ్మబలికి బాధితుల వద్ద నుండి 2లక్షల రూపాయల నగదును కాజేసిన మోసగాళ్ల వద్ద నుండి ఏలూరు

- తరువాయి 2లో..

## ప్రపంచ పర్యాటక రంగానికి
# ఏపి గమ్యస్థానం..

- కేంద్రంతో చర్చించి ఏలూరుకు సంగీత,నృత్య కళాశాల మంజూరుకు కృషి
- రూ 5.25 కోట్లతో జిల్లా పురావస్తు మ్యూజియంను ప్రారంభించిన మంత్రి దుర్గేష్







**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక కోటదిబ్బ మంగళవారం రూ.5.25కోట్ల (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు) నిధులతో ఏలూరు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పురావస్తు ప్రదర్శనశాలను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమా ఆటోగ్రఫీశాఖామంత్రి కందుల దుర్గేష్ లాంఛనంగా ప్రారంభించారు. కేంద్రపర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో చర్చించి ఏలూరుకు సంగీత నృత్య కళాశాల మంజూరుకు కృషి చేస్తానని ఈసందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. అనంతరంజిల్లా పురావస్తు మ్యూజియంలోని డిజిటల్ బుక్కురూమ్‌ను, స్కల్ప్చర్ గ్యాలరీని సందర్శించారు. అధునాతన టెక్నాలజీతో రూపొందించిన డిజిటల్ బుక్కులో ప్రతిపేజీలోని ఇమేజీని తాకితే ప్రత్యక్ష అనుభూతిని పొందడం ఆశ్చర్యంగా ఉందని

- తరువాయి 2లో..

## డిజిటల్ అరెస్ట్
# స్కామ్‌లో కీలక అరెస్ట్



- వృద్ధ దంపతులను వేధించి రూ.99 లక్షలు మోసం చేసిన యువకుడు ముంబైలో పట్టివేత
- బ్యాంక్ ఖాతాలు అద్దెకు ఇచ్చే వారిపై కఠిన చర్యలు : వన్ టౌన్ పోలీసులు

**భీమవరం,మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న "డిజిటల్ అరెస్ట్" సైబర్ మోసంలో భీమవరం వన్‌టౌన్ పోలీసులు కీలక విజయం సాధించారు.ఈస్కామ్‌కు సంబంధించి ప్రధాన నిందితుడిగా గుర్తించిన ప్రీతమ్ ధర్మేంద్ర

- తరువాయి 2లో..

# రాష్ట్రంలో మొదటి సారిగా 22ఎ కేసుల పరిష్కారంపై ప్రత్యేక వేదిక

మొదటిపేజి తరువాయి

పడుతున్నారన్నారు. ఈ విషయాన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు రాష్ట్రంలో అతి పెద్ద సమస్యగా గుర్తించిరాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూశాఖ ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. 22ఎ కింద నమోదైన భూములలో జిరాయితీ భూములు ఉండడంతో సదరు భూ యజమానులు తమభూములు అమ్ముకునేందుకు గత కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటికి శాశ్వత పరిష్కారం అందించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అన్ని జిల్లాలోనూ 22ఎ కింద పొరపాటుగా నమోదైన భూములను సదరు జాబితా నుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రులను ఆదేశించారన్నారు. జిల్లాలోని 27 మండలాలకు చెందిన రైతులు,ప్రజలు 22ఎ జాబితాలో పొరపాటుగా నమోదైన భూముల వివరాలను సదరు యజమానులు నుండి ఫిర్యాదులు స్వీకరించేందుకు కలెక్టరేట్లో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటుచేయడం జరిగిందని,ఈ కార్యక్రమంలో అందిన ప్రతీ అర్జీని పరిశీలించి90శాతంవరకు అదేరోజు పరిష్కరించడం జరుగుతుందన్నారు. దేవాదాయ భూములు, వంటి సమస్యలు ఉన్న భూములను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో 1లేదా 2 వారాలలో తప్పనిసరిగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. 22ఎ భూ సమస్యల పరిష్కార విషయంలో ఏలూరు జిల్లా రాష్ట్రంలో రోల్ మోడల్‌గా నిలుస్తుందని మంత్రి మనోహర్ చెప్పారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్‌గౌడ,డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్,రమణ,జిల్లా సర్వే అధికారి అన్సారీ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య,జిల్లాలోని 27మండలాల తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది, ప్రభుత్వులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెగా క్యాంపు కు ప్రజలనుండి అనూహ్య స్పందన వచ్చింది.

## 22ఎలో 1199 భూ సమస్యలు - 1147 కేసులు పరిష్కారం

మొదటిపేజి తరువాయి

వేదిక' కార్యక్రమం అనంతరం పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ సుపరిపాలన అంటే సామాన్య ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించడమన్నారు. తమ ప్రభుత్వం ప్రజలకు పారదర్శకంగా మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తున్నదని మంత్రి మనోహర్ చెప్పారు. గత ప్రభుత్వ నేతలకు అనుకూలంగా లేని వారి జిరాయితీ భూములను సైతం 22ఎ, చుక్కలు భూములు వంటి వివాదాస్పద భూముల జాబితాలో చేర్చి. ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురిచేశారన్నారు.ఒక్కరోజులోనే 1199 దరఖాస్తులు అందగా, వాటిలో 1147 దరఖాస్తులను పరిష్కరించి 142. 04 ఎకరాల భూములను 22ఎజాబితా నుండి తొలగించామన్నారు. మరో 32 ఎకరాలకు సంబంధించి 11 కేసులు పెండింగ్ ఉన్నాయని, వాటిలో 8 కేసులను వారంలోగా, 2కేసులు 2 వారాలలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

# ప్రపంచ పర్యాటక రంగానికి ఏపి గమ్యస్థానం..

మొదటిపేజి తరువాయి

ఆసక్తిగా తిలకించారు. అదేవిధంగా కాంస్యకళతో రూపొందించిన శ్రీరామ, లక్ష్మీనారాయణ,గరుడవైష్ణవ ఋషి, మావటి విగ్రహాలను తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర పర్యాటక రంగంలో ఆకాశమే హద్దు, అవకాశాలు వదలద్దు అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో ముందుకు వేగంగా అడుగులు వేస్తున్నామని అన్నారు. హేలాపురిగా కీర్తి పొందిన ఘన చరిత్రను వివరించారు. భావి తరాలకు ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను తెలిపేది పురావస్తు శాఖ అన్నారు.స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి అంకురార్పణ చేసిన మ్యూజియాన్ని, నేటి ఎమ్మెల్యే బడేటి చంటి పూర్తి చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచం నలుమూలల రాష్ట్ర గొప్పతనాన్ని తెలిపేలా మ్యూజియం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. దాదాపు 10 లక్షల సంవత్సరాలనుండి 1000 సంవత్సరాల వరకు ఉన్న ప్రతి పరికరాన్ని మ్యూజియంలో భద్ర పరిచారన్నారు. పోలవరం సమీపంలోని రుద్రమకోట వద్ద తవ్వకాల్లో లభ్యమైన అరుదైన మట్టి బొమ్మలు, తాబేలు పూసలు ప్రదర్శించడం మరొక ప్రత్యేకత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో చరిత్ర, సాంప్రదాయ సిద్ధమైన కళా, సాంస్కృతిక వైభవానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ప్రాచీన చరిత్రకారులు, ఏలూరు వాసి కావలి బుర్రయ్యను స్మరించు కున్నారు. ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ ఏలూరుకు ఘన చరిత్ర ఉందని కొంతమందికే తెలుసునని, ఈ మ్యూజియం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పే బాధ్యతను ఏలూరు నగర ప్రజలు తీసుకోవాలని, మీ బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. మా సోదరులు కీర్తిశేషులు బడేటి బుజ్జి హయాంలో అంకురార్పణ జరిగిందని, శాసనసభ్యునిగా మ్యూజియం ను ప్రారంభించుకోవడం జీవితంలో మరువలేని అద్భుత సంఘటన అన్నారు. నగరపాలక సంస్థ మేయరు షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యాలయంలో అపురూప పురావస్తు మ్యూజియంను అంకురార్పణ, ప్రారంభించుకునుట మా నగరపాలక సంస్థ పాలకవర్గ సమయంలోనే జరుగుట పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బి.కె.యస్.ఆర్. అయ్యంగార్ ,ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, ఈడా చైర్మన్ పెద్దబోయిన వాణిశివ ప్రసాదు, రాష్ట్ర పర్యాటక శాఖ డిప్యూటీ డైరెక్టర్లు ఓ.రామ సుబ్బారెడ్డి,పి.సురేష్, సహాయ సంచాలకులు కె.తిమ్మరాజు,జిల్లా టూరిజం మేనేజరు యస్.పట్టాభి రామన్న,నగర కార్పొరేటరు పి.భీమేశ్వర రావు, ఏయంసి చైర్మన్ మామిడిపల్లి పార్థసారథి, నగరపాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్, బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ కిషోర్,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టరు కె.వాణిశ్రీ,రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు,కూటమి నాయకులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, స్థానిక ప్రజలు, విద్యార్థిని,విద్యార్థులు, పాల్గొన్నారు.

# చోరీ సొమ్మును బాధితులకు అందజేసిన సిఐ విల్సన్ ఎస్సై సుధీర్





ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: గత నెలలో ద్వారకా తిరుమలలో జరిగిన దొంగతనాల కేసుకు సంబంధించి భీమడోలు సిఐ విల్సన్ ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ ఇతర సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను పట్టుకుని వారి వద్ద నుండి రికవరీ చేసిన సొత్తును మంగళవారం ఉదయం బాధితుల నివాసాల వద్దకు వెళ్లి అందజేశారు. పోలబోయిన లక్ష్మయ్య అనే బాధితుడికి 7కాసుల బంగారం ఆభరణాలు, కనిగొళ్ళ కాశి అనే వ్యక్తికి రెండు లక్షల నగదును పోలీసులు స్వయంగా ఇంటికివెళ్లి అప్పగించారు. అదేవిధంగా స్టేషన్ పరిధిలో రికవరీ చేసిన 28 మొబైల్ ఫోన్లను కూడా సంబంధిత బాధితులకు అందజేశారు.

## రూ.2లక్షల నగదు సొమ్ము అప్పగించిన జిల్లా ఎస్‌పి ప్రతాప్ కిషోర్

మొదటిపేజి తరువాయి

త్రీటౌన్ పోలీసులు 2లక్షల రూపాయలు రికవరీ చేశారు. రికవరీ చేసిన సొమ్మును బాధితురాలు నాగలక్ష్మికి జిల్లా ఎస్పీ ప్రతాప్ సింగ్ కిషోర్ స్వయంగా అందించారు. దీంతో ఆమె సంతోషానికి అవధులు లేకుండా పోయాయి.

## అక్రమంగా తరలిస్తున్న వెదురు కర్రల ట్రాక్టర్ స్వాధీనం

బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్: అక్రమంగా తరలిస్తున్న వెదురు కర్రలను సోమవారం రాత్రి ఫారెస్ట్ అధికార సిబ్బంది పట్టుకున్నారు. మండలంలోని గాడిదబోరు గ్రామ సమీపము నుండి ట్రాక్టర్‌పై అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రావడంతో దాడి చేసి పట్టుకున్నట్లు తెలిసింది. ట్రాక్టర్ డ్రైవర్ పారిపోవడంతో వేరే డ్రైవర్ సహాయంతో వెదురు కర్రలతో ఉన్న ట్రాక్టర్‌ని తీసుకొని జంగారెడ్డిగూడెం ఫారెస్ట్ ఆఫీసుకి తరలించినట్లు తెలిసింది.



## టిడ్కో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

మొదటిపేజి తరువాయి

జిల్లాలో ఫేజ్- 1, ఫేజ్ -2 కింద 21,424 ఇళ్ళు మంజూరు కాగా ఇప్పటివరకు 8,832 ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించడం జరిగిందన్నారు. భీమవరం పురపాలక సంఘం పరిధిలో 8,352 ఇళ్ళకు గాను 1,984 మంది లబ్ధిదారులకు, తాడేపల్లిగూడెం పురపాలక సంఘ పరిధిలో 5,376 ఇళ్ల కు గాను 4,256 మంది లబ్ధిదారులకు, పాలకొల్లు పురపాలక సంఘ పరిధిలో 6,784 ఇళ్లకు గాను 2,592 మంది లబ్ధిదారులకు, తణుకు మున్సిపాలిటీ పరిధిలో912మంది లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించవలసి ఉందన్నారు. జిల్లాలో మొత్తం 11,952 మంది లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించవలసి ఉందన్నారు. 640 ఇళ్ళ మంజూరును రద్దు చేయడం జరిగిందని తెలిపారు. వివిధదశలలోనిర్మాణంలో ఉన్న ఇళ్లను వేగ వంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. పురపాలక సంఘాల పరిధిలో పార్కుల అభివృద్ధికి మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టిడ్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణరావు, మున్సిపల్ కమిషనర్లు భీమవరం కె.రామచంద్రారెడ్డి,తాడేపల్లిగూడెం ఎం.ఏసు బాబు, తణుకు టి.రామ్‌కుమార్,పాలకొల్లు బి.విజయ సారథి, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లో కీలక అరెస్ట్

మొదటిపేజి తరువాయి

మౌర్యఅనే 21 సంవత్సరాల వయస్సు గల యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో వృద్ధ దంపతులను మానసికంగా వేధించి సుమారు రూ.99 లక్షలు మోసం చేసినట్లు దర్యాప్తులో తేలింది. వన్‌టౌన్‌పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలోసిఐ నాగరాజు, ఎస్ఐ మోహన్ వంశీ తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు టెలిగ్రామ్ వంటి ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల ద్వారా సిమ్‌కార్డులు,బ్యాంక్‌ఖాతాలు సేకరించి వాటిని యాక్టివేట్ చేసి అంతర్జాతీయసైబర్ నేరగాళ్లకు అందజేసేవాడు. ఈ ఖాతాల ద్వారానే మోసపూరితంగా వసూలుచేసిన డబ్బును స్వీకరించి మళ్లించేవారని తెలిపారు. ఈ కేసులో నిందితుడి వ్యక్తిగత ఖాతా నుంచి రూ.8 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఈ స్కామ్‌లో భీమవరానికి చెందిన 70 ఏళ్లకు పైబడిన వృద్ధ దంపతులను లక్ష్యంగా చేసుకున్న మోసగాళ్లు, బ్యాంక్ అధికారులు, చట్ట అమలు సంస్థల పేర్లతో నటిస్తూ నకిలీ సుప్రీంకోర్టు అరెస్ట్ వారెంట్లు చూపించారు. నెలల తరబడి వీడియో నిఘాలో ఉంచి, వారి పిల్లలకు జైలు శిక్ష పడుతుందంటూ బెదిరింపులకు పాల్పడి, జీవిత పొదుపులను బదిలీ చేయించారు. అందులో ఒకసారి రూ.12 లక్షలు తాజాగాతెరిచిన బ్యాంక్‌ఖాతాలో జమచేసినట్లు వెల్లడైంది. డీజీపీ ప్రత్యేక ఆదేశాలతో పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ సూచనల మేరకు భీమవరం డీఎస్పీ ఆర్.జి. జయసూర్య నేతృత్వంలో మూడు ప్రత్యేక బృందాలు ముంబయి వరకు వెళ్లి ఈ అరెస్ట్ చేపట్టినట్టు వెల్లడించారు. ప్రజలు డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్ లేదా ఆఫర్లపై వెంటనే cyber-crime.gov.inలో లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా భీమవరం వన్‌టౌన్ పోలీసులు ప్రజలకు కఠిన హెచ్చరిక జారీ చేశారు. బ్యాంక్ ఖాతాలను అమ్మడం లేదా అద్దెకు ఇవ్వడం తీవ్రమైన నేరమని, భారతీయ న్యాయ సంహిత కింద 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. తక్కువ కమీషన్ ఆశ చూపి ఖాతాలు వినియోగించు కునే ఆఫర్లు పూర్తిగా మోసమేనని స్పష్టం చేశారు.

## రికవరీ చేసిన ఫోన్లు అందజేత

చాట్రాయి,మేజర్‌న్యూస్: - చాట్రాయి పోలీస్ స్టేషన్ పరిధిలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీచేసిన తొమ్మిది ఫోన్లను సెల్ ఫోన్‌లయ జమానులకు అందజేసినట్లు చాట్రాయి ఎస్ఐడి రామకృష్ణ తెలిపారు. స్టేషన్ పరిధిలో



శాంతి భద్రతలు పరిరక్షించడంతో పాటు, ప్రజలకు మేలైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. తమ సమస్యలను ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా పరిష్కరించేందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. ఇటీవల ఫోన్లు పోయాయని సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసుకున్న ఫిర్యాదుదారులకు ఫోన్లు స్వయంగా ఇంటికి తీసుకు వెళ్లి ఇవ్వటంతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ గఫార్, హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య నివారణకు చర్యలు తీసుకోవాలి



## : ఎ.ఎస్.పి సుస్మిత రామనాథన్

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** దినదిన అభివృద్ధి చెందుతు, ప్రముఖ వ్యాపార కేంద్రంగా ఉన్న జంగారెడ్డిగూడెం పట్టణంలో ట్రాఫిక్ సమస్య నివారించటానికి వ్యాపారస్థులందరూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని ఎ.ఎస్.పి సుస్మిత రామనాథన్ కోరారు. పట్టణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్యలు రాత్రి సమయాల్లో నేరాలు జరగకుండా తీసుకోవలసిన చర్యల గురించి వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సదస్సుకు ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ వందనపు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎ.ఎస్ పి సుస్మితా రామనాథన్ మాట్లాడుతూ వ్యాపార సముదాయాల వద్ద పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి షాపులు సీసీటీవీలు పెట్టుకోవాలని సూచించారు. దుకాణాల ఆక్రమణలను తొలగించుకోవాలని డ్రైనేజీలపై రాకపోకలకు వీలుగా దారి కల్పించవలసి ఉందన్నారు.సిసి టీవీల వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.సెక్యూరిటీ పర్సన్ లు ఏర్పాటు చేసుకోవలసి ఉందన్నారు. సీసీటీవీల వలన ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావటమే కాకుండా దొంగలను కూడా గుర్తించవచ్చు అన్నారు.సిఐ ఎంవి సుభాష్,ట్రాఫిక్ ఎస్ఐ కుటుంబరావు, సోనీ మెడికల్స్ నాగేశ్వరరావు, ఉప్పల గంగాధర్, ప్రగల్లపాటి కాశి, ప్రసంగించారు. సమావేశంలో వర్తక ప్రముఖులు మహంకాళి రాంబాబు,దారా రవి, ఏలూరి ఫణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి దేశభక్తితో మెలగాలి : విప్ బొలిశెట్టి శ్రీనివాస్





**పెంటపాడు,మేజర్‌న్యూస్:** తల్లిదండ్రులు తమ పిల్లలను దేశభక్తితో పెంచాలని విద్యార్థులు భారతదేశ పౌరులుగా దేశభక్తిని అలవర్చుకోవాలని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం అల్లంపురంలోని టిబిఆర్ సైనిక్ స్కూల్‌లో 54వ కార్గిల్ విజయ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న బొలిశెట్టి శ్రీనివాస్ సైనిక్ స్కూలు విద్యార్థులని ఉద్దేశించి సైనికుల గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. భారతదేశం వైపు కన్నెత్తి చూసేందుకు సైతం భయభ్రాంతులకు గురవుతున్న శత్రు దేశాలకు భారతదేశ సైన్యం ఎదురు నిలుస్తుందని దీనికి కారకులైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు తిరుగులేని శక్తిగా నిలిచారని అన్నారు. దేశం లోపల ప్రజలు ప్రశాంతంగా ఉండాలంటే దేశం నలువైపులా సైన్యం కాపలా ఉండాలని అన్నారు.

నియోజకవర్గంలో మిలటరీ మాధవరం గ్రామం నుండి అనేకమంది సైన్యంలో చేరి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా తాను గర్వపడుతున్నానని అన్నారు. అత్యున్నత స్థాయి అధికారికి దక్కే గౌరవాన్ని దేశ సైనికునికి ప్రతి పౌరుడు ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు విశ్రాంత సైనిక ఉద్యోగులను సన్మానించారు. భోగేశ్వర రావు చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు.

# పురుగు మందులు లేకుండా పండించే కాయగూరలు తినాలి

## - ఉండి శాస్త్రవేత్త దెబోర మెస్సేన



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** ఎరువులు, పురుగుమందులు వాడకుండా సహజ సిద్ధముగా పండించే కూరగాయలు, ఆకుకూరలు తినడంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఉండి కేవీకే శాస్త్రవేత్త ఎన్.దెబోరా మెస్సినా అన్నారు. మంగళవారం మండలంలోని చిట్టవరం గ్రామలలో ఆమె పర్యటించారు. మహిళలకు, ఐసీఆర్పి సిబ్బందికి కూరగాయలు, పండ్లు మొక్కలను ఆమె అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన కుటుంబాలకు అవసరమైన కాయగూరలు మనమే పండించికోవడం ఉత్తమం అన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి ప్రజలలో అవగాహనా కల్పించి చైతన్యం తీసుకొని రావాలని ప్రకృతి వ్యవసాయం సిబ్బందికి ఆమె సూచించారు.

# కరవాకలో పర్యటించిన మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు



**మామిడికుదురు / నర్సాపురం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు మత్స్యకార గ్రామాల్లో పర్యటిస్తున్నారు. మంగళవారం బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం రాజోలు తాలుకా కరవాక గ్రామంలో మత్స్యకారులతో సమావేశం అయి వారి సమస్యలు తెలుసుకున్నారు. మత్స్యకార సమస్యలు తీర్చే విధంగ స్థానిక ఎమ్మెల్యేదృష్టికి తీసుకెళ్లి అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆదరణ-3 పథకం ద్వారా వచ్చే ప్రతి పథకాన్ని ఉపయోగించుకుని మత్స్యకారులు ఆర్థికంగా స్థిరపడాలని అలాగే ఇక్కడ గ్రామస్తులు కమ్యూనిటీ హాల్, వలలు, జెట్టి నిర్మాణం, నెట్ మేకింగ్ సెంటర్, ఎండి చేపలు డ్రై చేసుకోవటానికి ప్లాట్ఫార్మ్ కట్టించాలని, కరవాక నుండి ముత్యాలపాలెం బ్రిడ్జి కట్టించాలి అని కోరారన్నారు. 20 హెచ్పి కిలస్కర్ ఇంజన్, 10 హెచ్పి కిలస్కర్ ఇంజన్ 200 మీటర్లు సిసి రోడ్ బాగు చేయ్యాలని కోరగా స్థానిక కరవాక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏప్.డీ.ఓ పాల ప్రసాద్, గూడపల్లి పంచాయతీ గుమస్తా కోప్పాడి నరసింహ రాజు,టిడిపి గ్రామ శాఖ కొల్లు వీర రాజు,ఎంపీటీసీ మల్లాడి వడ్డీ కాసులు,బోట్ యూనియన్ ప్రెసిడెంట్ కొల్లు అర్జున్ రావు, సంఘం ప్రెసిడెంట్ రేఖడి దుర్గాప్రసాద్, కొల్లు సీతారాములు, కొల్లు పెద్ది రాజు, కొప్పాడి సుబ్బారావు, రేఖడి శ్రీరామ్ మూర్తి, రేకడి నరసింహస్వామి, కొల్లు నరసింహమూర్తి, కర్రి సత్యనారాయణ, సంఘాని సుబ్రహ్మణ్యం, అంగాని నందేశ్వరరావు, డొక్కడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు, మెనూ పాటించాలి

## : ఎంఈఓ -1 శ్రీనివాసరావు



**చాట్రాయి,మేజర్ న్యూస్:-** పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతా ప్రమాణాలతో పాటు మెనూ పాటించాలని మండల విద్యాశాఖ అధికారి 1 ఎం శ్రీనివాసరావు ఆదేశించారు. మండలంలోని కృష్ణారావుపాలెం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. భోజనశాలను పరిశీలించి, భోజన పదార్థాలను రుచి చూశారు. విద్యార్థులకు భోజన విషయంలో మెనూ తప్పక పాటించాలని రుచికరంగా వండి పెట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయుల పనితీరు గురించి, భోజన పదార్థాల మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రతి విద్యార్థి చదువు పై ఏకాగ్రతతో ముందుకు సాగాలని, చదువు బంగారు భవిష్యత్తును అందజేస్తుందని ఎంఈఓ శ్రీనివాసరావు పేర్కొ న్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు అర్థం కాకపోయిన ట్లయితే మరలా అడిగి తెలుసుకోవాలన్నారు. పాఠ్యాంశాలు బోధి ంచడం తోపాటు, విద్యార్థులను పలు ప్రశ్నలతో అడిగి సమాధానాలు రాబట్టారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల నుంచి బోధన విషయంలో మధ్యాహ్నం భోజన పథకం విషయంలో ఫిర్యాదులు రాకూడదని ఎంఈఓ ఉపాధ్యాయులకు సూచించారు.

## స్వాధీనం చేసుకున్న 28 మొబైల్ ఫోన్లు,17 కాసుల బంగారం,వెండి సామాగ్రి అప్పగింత





**భీమడోలు,మేజర్ న్యూస్:** ఎస్పీ శివ కిషోర్ ఆదేశాల మేరకు, భీమడోలు సి యు.జె.విల్సన్ పర్యవేక్షణలో ఎస్సై మదీనా భాష ఆధ్వర్యంలో భీమడోలు పోలీసులు మంగళవారం చేపట్టిన. వినూత్న కార్యక్రమం పలువురి మన్ననలను పొందింది. చోరీ జరిగిన సొత్తును రికవరీ చేసి బాధితుల ఇంటి వద్దే బాధ్యులైన అధికారుల సమక్షంలో బాధితులకు సి.ఐ.,ఎస్.ఐ లు అందజేశారు. దీనిలో భాగంగా చోరీకి గురైన 28 మొబైల్ ఫోన్లు,రెండు వేరు,వేరు చోట్ల జరిగిన దొంగతనాలలో రికవరీ చేసిన 17 కాసుల బంగారం,వెండి సామాగ్రిని వీరు ఇరువురు బాధితులకు అందజేశారు.చోరీ జరిగిన సొమ్మును రికవరీ చేసి బాధితులకు వారి ఇంటి వద్దనే అందజేసిన భీమడోలు పోలీసులకు బాధితులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలను తెలియజేశారు.

### 24 వరకు మొబైల్ ఆధార్ క్యాంపులు : ఎంపిడిఓ పద్మావతి దేవి



**భీమడోలు ,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఈ నెల 16వ తేదీ నుంచి 24వ తేదీ వరకు 2విడతలుగా ఆధార్ మొబైల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు. దీనిలో భాగంగా దుద్దేపూడి సచివాలయం యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు పూళ్ళ హై స్కూల్ వేదికగా, 19 ,20వ తేదీలలో శ్రీ వెంకటేశ్వర కాలేజీ వేదికగా, రెండవ విడతలో భాగంగా ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు గుండుగొలను హైస్కూలు వేదికగా మొబైల్ క్యాంపు నిర్వహిస్తున్న మన్నారు. పొలసాని పల్లి గ్రామ సచివాలయం యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు భీమడోలు హై స్కూల్ వేదికగా, రెండవ విడతలో ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు ఆగడాల లంక హై స్కూల్ వేదికగా క్యాంపులు నిర్వహిస్తున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

# బొర్రంపాలెం,మధ్యాహ్నపువారిగూడెంలలో చోరి సొత్తు అందజేసిన ఎస్ఐ జయబాబు





**టి.నర్సాపురం,మేజర్ న్యూస్:** టి.నర్సాపురం మండలం బొర్రంపాలెం,మధ్యాహ్నపు వారి గూడెం గ్రామాల్లోని చాట్రాతి ఉమామహేశ్వర బాలసుబ్రమణ్యం, గుమ్మల దొరబాబు ఇంట్లో బంగారం , వెండి వస్తువులతో పాటు టీవీ చోరీకి గురయ్యాయి. ఆ చోరీలకు పాల్పడిన పుట్లగట్టుగూడెం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రికవరీ చేసిన 2.5 గ్రాములు బంగారం, 400 గ్రాములు వెండి వస్తువుల తోపాటు ఎల్ఈడి టీవీని ఎస్సై జయ బాబు, సిబ్బంది మంగళవారం బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు హర్ష వ్యక్తం చేశారు. దొంగతనం కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి కేసులో ప్రాపర్టీ రికవరీ చేసి నూతన చట్టాలకు అను గుణము గా ఫిర్యాది ఇంటి వద్దే సొత్తు అప్పగించిన దానిపై ఫిర్యాదుదారులు కృతజ్ఞతలను తెలిపారు.ఏలూరు జిల్లా పోలీసుల సమర్థవంతమైన పనితీరు కారణంగా, దొంగతనం కేసులో పోయిన విలువైన సొత్తును బాధితుడికి తిరిగి అప్పగించ గలిగారు.ఈ చర్యకు ఫిర్యాదు దారులు జిల్లా పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలియ చేశారు.జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,పోలవరం డీఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు ఆదేశాలపై జీలుగుమిల్లి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో టి.నరసాపురం ఎస్ఐ జయబాబు వారి సిబ్బందితో కలిసి క్రైమ్ నెంబర్ 162/2025 కేసులోని ముద్దాయిలను అరెస్టు చేసిన వారి వద్ద నుండి కేసులో పోయిన విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న వాటిలో 2.5 గ్రాముల బంగారం, 400 గ్రాముల వెండి వస్తువులు ఉన్నాయి.నూతన చట్టాలకు అను గుణంగా, వేగవంతమైన ప్రక్రియను అనుసరించి, మంగళవారం ఎస్ఐ జయబాబు ,వారి సిబ్బందితో కలిసి ఫిర్యాదిదారుడి ఇంటి వద్దకే వెళ్లి, వారికి సొత్తును ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎస్ఐ జయబాబు అందజేశారు.దొంగతనంలో పోయిన తమ ఆస్తిని మళ్లీ చూస్తామని ఊహించని ఫిర్యాదు దారులు జిల్లా పోలీసు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.పోలీస్ అధికారులు కేసును త్వరితగతిన ఛేదించి, ప్రజలకు భరోసా కల్పించడం పట్ల జిల్లా ఎస్పీ టీంను అభినందించారు.

# బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



**కామవరపుకోట,మేజర్‌న్యూస్ :** చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లుగా 50 శాతం అమలు చేయాలని కొత్తూరు అభ్యుదయ బట్రాజుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు కలిదిండి వెంకటరాజు ఎస్సీ, బీసీ, మైనారిటీ సామాజిక హక్కుల వేదిక గౌరవ అధ్యక్షుడు టీవీఎస్ రాజు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం సంచార జాతులకు 10 శాతం మొత్తం 52 శాతం రాజకీయ రిజర్వేషన్లు ఏ,బి,సి,డి లుగా విభజించి అమలు చేయాలని వారు కోరారు.

బీసీలు ఎప్పటికీ పల్లకీలు మోసే బోయలుగా ఉండిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను రాజకీయ పార్టీలు తమ అధికారం కోసం వాడుకుంటున్నారని.. తక్షణమే వీరికి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని వారు కోరారు.

# కొయ్యలగూడెం - కన్నాపురం రోడ్డు నిర్మాణం ఆర్బాటమేనా ?






– పనుల పురోగతి ఏది ? – ప్రభుత్వంపై ప్రజల విమర్శలు !

**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** ఇంకా ఎన్ని రోజులు ఈ ఆగచాట్లు కొయ్యలగూడెం కన్నాపురం రోడ్డులో ప్రయాణచోదకులకు తీరని కష్టాలు అట్టాసంగా శంకుస్థాపన చేసిన పనులు చేపట్టకపోవడంతో ప్రయాణం చోధకులు కూటమి ప్రభుత్వం పై అసహనం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వ హాయంలో రోడ్ల నిర్మాణం నిర్వాహర్యం చేయడంతో ప్రజల నుండి విమర్శలు వెలువెత్తి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం గడిచిన రోడ్ల సమస్యను పరిష్కరించకపోవడంతో ప్రజలు ప్రభుత్వంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ నెల 2వ తేదీన ఆర్భాటంగా ప్రముఖులు,అతిరథ మహారధులు సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి,10ల సంఖ్యలో దినాలు గడిచిన నూతన రోడ్డు నిర్మాణం పనులు చేపట్టక పోవడంతో ప్రజలు ప్రభుత్వంపై పెదవిరుస్తున్నారు .కొయ్యలగూడెం నుండి పోలవరం వరకు 33 కిలోమీటర్లు తుదిమెరుగులు కోసం నిధులు (3.40.కోట్లు,లక్షలు) అంచనా వ్యయంతో నిర్మించినప్పటికీ శిలాఫలకానికే పరిమితమైందని నేటికీ పనులు పురోగతి లేకపోవడంతో ఆర్బాటమే అని ప్రజలు గుసగుసలాడుతున్నారు.కొయ్యలగూడెం నుండి కన్నాపురం అతిరధులు ప్రయాణిస్తే మా సమస్యలు తెలుస్తాయని ప్రజలు అంటున్నారు. దుమ్ము ,దూళితో శ్వాస కోస తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామ ని ప్రయాణకులు చెబుతున్నారు.నిత్యం ఈ రోడ్డు మార్గంలో చదువుకునే విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ,వృద్ధులు ,గర్భిణీ స్త్రీలు,అనేకమంది ఆటోలలో,స్కూలు బస్సులలో,టూ వీలర్ పై ఈ మార్గం ద్వారా స్వగ్రామాలకు,ఏజెన్సీ గ్రామాలకు వెళ్లాలని అసలే చలికాలం అవడంతో ఆర్భాటంగా వేసిన (కంకర చిప్స్) దుమ్ము లేచి కంటి సమస్యలు వస్తున్నాయని ప్రజలు అంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

# రైతు సంక్షేమమే మా లక్ష్యం

– యూరియా కొరత ఉన్నప్పుడు ఎమ్మెల్యే రోషన్ సాయం

– జీలకర్రగూడెం సొసైటీ ఛైర్మన్ రేగుంట సురేష్



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే తమ ధ్యేయం అని జీలకర్రగూడెం సొసైటీ ఛైర్మన్ రేగుంట సురేష్ తెలిపారు. సొసైటీ ఛైర్మన్‌గా ఎంపికైన మూడు నెలల కాలంలో ఆయన సొసైటీ అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు.. సొసైటీ పాలనపై సూర్యకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు. రైతుల అవసరాల కోసం అన్ని రకాల రుణాలు తాము తక్కువ వడ్డీకే అందిస్తున్నామని.. రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని పత్రాలు సరిగా ఉంటే తక్కువ టైంలోనే రుణాలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. గోల్డ్, క్యాష్ డిపాజిట్ లోన్స్, అతి తక్కువ కొత్త రుణాలు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నాము. అలాగే వ్యవసాయ అవసరాల కోసం రుణాలు ఇస్తున్నాం. సొసైటీలో లాకర్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఎరువుల విషయానికి వస్తే మొత్తం 39 రకాలు అందుబాటులో ఉన్నాయి. యూరియా, డీఏపీ, అమ్మోనియా, సూపర్, పొటాష్ లాంటి కీలక ఎరువులతో పాటు 20-20, 10-26, 14-35, 28-28, 16-16-16, 14-35 ఎరువులు కూడా అవసరాలకు సరిపడా అందుబాటులో ఉంచుతున్నాం. యూరియా షార్టేజ్ వచ్చినప్పుడు ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ సహాయంతో రైతులకు సరిపడా యూరియా అందుబాటులోకి తీసుకువచ్చి ఇబ్బందులు లేకుండా చేశాం. సొసైటీకి జీలకర్రగూడెంతో పాటు కేఎస్. రామవరం, పోలాసిగూడెం పంచాయతీల్లోనూ ఎరువుల అమ్మకాలు జరుగుతున్నాయి. నేను ఛైర్మన్ అయ్యాక మూడు నెలల్లో కొత్తగా రు. 8 లక్షల క్రాఫ్ లోన్లతో పాటు కోటిరూపాయల వరకు రైతు నేస్తం, రు. 8లక్షలు ఎల్‌టీ రుణాలు మంజూరు చేశాము. సంఘం టర్నోవర్ మొత్తం రు. 70 కోట్లుగా ఉంది. సంఘం ఆర్థికంగా బలంగా ఉండటం వల్లే రైతు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నాం. ఈ యేడాది నుంచి రైతులకు సాధారణ రుణాలు, ఎరువులు, విత్తనాలు పంపిణీ చేసేందుకు భారీగా నిధులు తీసుకువస్తున్నాం... భవిష్యత్తులో స్థానిక ప్రజల అవసరాల దృష్ట్యా మెడికల్ షాపులు కూడా ప్రారంభించే ఆలోచన చేస్తున్నాం. సొసైటీలో మొత్తం ఏ క్లాస్ సభ్యులు 2000 మంది ఉన్నారు. రాబోయే రోజుల్లో రైతుల కోసం పురుగుమందుల షాపు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రతిపాదనలు కూడా సిద్ధం చేస్తున్నాం.సొసైటీ తరపున ఓ కొత్త పెట్రోల్ బంక్ ప్రారంభించాలనుకుంటున్నాం. కేఎస్.రామవరం, గుంటుపల్లి రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందిస్తున్నాం. రైతుల కోసం మరిన్ని సేవలు విస్తరించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని సురేష్ తెలిపారు.

## మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన రాజేశ్వరి



**ద్వారకాతిరుమల ,మేజర్ న్యూస్:** మండలంలోని తిరుమల పాలెం జెడ్పి స్కూల్లో సైన్స్ ఉపాధ్యాయినిగా పనిచేయుచున్న పైడి రాజేశ్వరమ్మ 45వ మాస్టర్ అదినెటిక్స్ రాష్ట్రస్థాయిలో గుంటూరు జిల్లా పెదనందిపాడులో జరిగిన 60 ప్లస్ ఏజ్ గ్రూపులో 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ బహుమతి, ఎనిమిది వందల మీటర్లు పరుగు పందెంలో ద్వితీయ బహుమతి,మూడు కిలోమీటర్ల నడక పోటీలో ప్రథమ బహుమతి సాధించి జాతీయస్థాయికి ఎంపిక అయ్యారు.రాజేశ్వరమ్మను ప్రధానోపాధ్యాయిని శేషు కుమారి,సహ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

# ఘనంగా సామాజిక వేత్త దాకారపు కృష్ణ పుట్టినరోజు వేడుకలు





**- దాతల సహకారంతో రూ.10లక్షల విలువైన ఉపకరణాలు పంపిణీ**

**- ట్రాఫిక్ నిరోధానికి పోలీసులకు బారీ కేడ్లు వితరణ**

**- త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేస్తానని వెల్లడి**

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** మాస్ జాతర అంటే ఏమిటో మంగళవారం సామాజిక వేత్త దాకారపు కృష్ణ పుట్టినరోజు సందర్భంగా చాలా మందికి అర్దయింది. రాజకీయాలకు అతీతంగా చిన్న పెద్ద భేదం లేకుండా భారీగా విచ్చేసిన మిత్రులు శ్రేయోభిలాషులు అభిమానుల అభినందనల వెల్లువలో కృష్ణ తడిసి ముద్దయ్యారు.పూల బొకేలు, దండలు ఇతరాత్రా భహు నాలతో ముంచేత్తారు. ఫోటోలు దిగేందుకు అభిమానులు పోటీ పడ్డారు.రోటరీ పూర్వపు అసిస్టెంట్ గవర్నర్ తపస్ విద్యా సంస్థల అధినేత,మద్ది బ్యాంక్ డైరెక్టర్ కె 9కాపు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు దాకారపు కృష్ణజన్మదినవేడుకలు జన రంజకంగా జరిగాయి. కొద్ది రోజుల్లో ఆయన తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చు కొనున్న నేపథ్యంలో జరిగిన ఈ జన్మ దిన వేడుకలకు విశేష ప్రాధాన్యత ఏర్పడింది. ఇక్కడి కాలేజీ రోడ్డు లో ఏర్పాటు చేసిన పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాలకు జన స్పందన అనూహ్యంగా కనిపించింది. ఎపుడు ఖాళీగా నిశ్శబ్దంగా ఉండే ఇక్కడి కాలేజీ రోడ్డు మంగళవారం జన సంద్రంగామారింది.కృష్ణను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకుజనం పోటీ పడ్డారంటే అతిశయోక్తి కాదు. కె9 కాపు సంక్షేమ సంఘ నేతలు టిశ్రీనివాస్,శీలం కృష్ణంరాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.ఉదయం 9గంటల నుంచి మధ్యహాన్నం దాదాపుగా 3గంటల వరకు ఆమార్గం కిక్కిరిసిపోయిన పరిస్థితి.


– రాజకీయ అరంగేట్రానికి సన్నద్ధం ? –ఈ సందర్భంగా దాకారపు కృష్ణ మాట్లాడుతూ రాజకీయాలు – సేవా రంగం ఒక్కటే నని సేవచేయడానికి తాను రాజకీయరంగంలోకి వెళ్ళనున్నట్టు తెలిపారు. రెండు మూడు రోజుల్లోఎంపి, ఎమ్మెల్యే సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేర నున్నట్టు తెలిపారు.రోటరీ క్లబ్ లో40ఏళ్ల చరిత్ర లో మొదట తాను ఇక్కడ ఛాంపియన్ ప్రెసిడెంట్ గా గుర్తింపు పొందానని తెలిపారు.తెలుగు దేశం పార్టీలో స్వర్గీయ ఎన్ టి యార్ యువత ను అప్పట్లోప్రోత్సాహం అందించిన ట్టు తెలిపారు. ప్రస్తుతం ముఖ్య మంత్రి చంద్రబాబు అదే బాటలో వున్నారన్నారు.తాను స్వార్ధంకోసం కాక సమాజం అభివృద్ధి కోసం తెదేపాలో చేరాలని అనుకుంటున్నానని పేర్కొన్నారు.యువత రాజకీయాల లోకి రావాలని నాయకులు ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు.భారత స్వతంత్ర పోరాటంలో ఆనాడు బాల గంగా ధర్ తిలక్, లాలా లజపతి రాయ్ వంటి యువత పాల్గొన్నారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా సుమారు రూ.10 లక్షల విలువైన సేవా కార్యక్రమాలు జరిగినట్టు కృష్ణ తెలిపారు. కోస్టల్ బ్యాంక్ సౌజన్యం తో రూ 5లక్షలతో , మూగ బాలిక హారిక కు ఇయర్ హెడ్స్,వికలాంగుల కు వీల్ చైర్లు ఇచ్చారు. అలాగే తపస్ విద్యా సంస్థలు, మద్ది బ్యాంక్ తదితరులు సహాకారం తో ట్రాఫిక్ బ్రేకర్లు అందించిన ట్టు తెలిపారు. రక్తదాన శిభిరం, మెడికల్ క్యాంప్ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థినుల పైప్ బ్యాండ్ ప్రదర్శనఆకట్టుకుంది.వారికీ నగదు సాయంతో పాటు ఫ్రిజ్ బహుకరించడం జరిగింది.కార్యక్రమంలో కూటమి నేతలు మండవ లక్ష్మణ రావు, పరిమి సత్తి పండు,రావూరికృష్ణ,జెడ్పిటిసిపోల్నాటి బాబ్జి,మహంకాళి రామ్మోహన్,ఐ.రామాంజనేయులు,చెరుకూరి శ్రీధర్,బొబ్బరరాజ్ పాల్, కౌన్సిలర్ వలవల తాతాజీ, పాలపర్తి శ్రీనివాస్ మహిళా నేతలు చింతా వెంకటరమణ, గంగి రెడ్లమేఘలా దేవి,గురుజుఉమా, పగడం సౌభాగ్యవతి ఛాంబర్ చైర్మన్ వందనపు వెంకటేశ్వర రావు కోస్టల్ బ్యాంక్ ఆర్ ఎంఉప్పులూరి హరిత, మేనేజర్ కెఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిది అందజేసిన విప్ నాయకర్



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో పెదమైనవానిలంక లోపొన్నమండ సూరిబాబు కుటుంబానికి 30,785, మైల వెంకటేశ్వర్లు 30,786,ఎల్.బి. చెర్లా గ్రామంలో తిరుమలశెట్టి సత్యనారాయణ కుటుంబానికి 37,500 చెక్కులు అందించారు. జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంగారు నగల చోరి కేసులో ఇద్దరు అరెస్ట్





**- ఆభరణాలు,ద్విచక్ర వాహనం స్వాధీనం**

**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** చైన్ స్నాచింగ్ కేసులో ఇరువురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద బంగారు ఆభరణాలు , ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు రూరల్ డిఎస్పి డి శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ముదినేపల్లి మండలం వడాలి,గురజ గ్రామాల్లో అక్టోబర్ 31న , గురజ గ్రామంలో నవంబర్ 25న ద్విచక్ర వాహనంపై వచ్చి ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళలు , దంపతులను లక్ష్యంగా చేసుకుని మెడలోని బంగారు ఆభరణాలు ఆపహరించుకు పోయారు. ఏలూరు ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ ఆదేశాల మేరకు .ఏలూరు రూరల్ డిఎస్పి , కైకలూరు రూరల్ సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో ముదినేపల్లి పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ప్రయోగించి మంగళగిరికి చెందిన మచ్చా వెంకటేష్ ,లక్ష్మినరసింహ కాలనీకి చెందిన పటాన్ సలీం భాషా ను అరెస్టు చేశారు. వడాలి గ్రామంలో 3.5 కాసుల బంగారం ,పెయ్యేరు గ్రామంలో ఒక కాసు ,గురజలో 2 కాసులు బంగారం,రూ.5.50 లక్షలు ఈ కేసులో ప్రతిభ కనబరిచిన కైకలూరు రూరల్ సీఐ వి రవికుమార్,ఎస్ఐ వివిఎస్ వీరభద్రరావు ,కానిస్టేబుల్ పెద్దిరాజు,బి నాగబాబు,పి నాగరాజు,పి పవన్ కుమార్ , జి శివకోటయ్యలను ఎస్పీ , డిఎస్పి అభినందించారు.

# 90 శాతం నారుమళ్ళు పూర్తి



**భీమడోలు,మేజర్ న్యూస్:** మండలంలో రబీ సీజన్ గాను 90 శాతం నారుమళ్ళు వేసే కార్యక్రమం పూర్తయిందని, వ్యవసాయ అధికారి ఉషారాణి తెలిపారు. సాగు విస్తీర్ణం ఆధారంగా మండలంలో 650 ఎకరాల విస్తీర్ణంలో నారుమళ్ళు వేయవలసి ఉండగా, ఇంతవరకు 540 ఎకరాల విస్తీర్ణంలో నారుమళ్ళ వేసే కార్యక్రమం పూర్తయిందన్నారు. అధిక శాతం రైతులు ఎంటి.యు 11 21, 14 26, 12 93, 12 82 రకాలను సాగు చేస్తున్నట్టు తెలిపారు ఈనెల 20వ తేదీ తర్వాత నాట్లు వేసే కార్యక్రమం ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని, వ్యవసాయ అధికారి తెలిపారు. గతం సీజన్ లకు సంబంధించి ధాన్యం కొనుగోలు కార్యక్రమం దాదాపుగా పూర్తి కావొచ్చిందన్నారు. 3వేల110 మంది రైతుల నుంచి 27,567 టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని, రైతులకు రూ.65.82 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. రైతుల అవసరాల మేరకు ఎరువులను సిద్ధం చేసి అందుబాటులో ఉంచినట్టు చెప్పారు.

# నేడు,రేపు అమరావతిలో జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్

**- హాజరుకానున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్:** ఈ నెల 17,18 తేదీలలో అమరావతి సచివాలయం 5వ బ్లాక్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించనున్న సమావేశానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరుకానున్నారు. 2 రోజులు పాటు సుదీర్ఘంగా జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో జిల్లాల వారీగా అభివృద్ధి, సంక్షేమం, ప్రజాభిప్రాయం, రెవిన్యూ, రెవిన్యూ ఎర్నింగ్ డిపార్ట్మెంట్స్, స్కిల్ అండ్ ఎంప్లాయిమెంట్, వెల్ఫేర్ ప్రోగ్రామ్స్ అండ్ ఎంపవర్మెంట్, పి జి ఆర్ ఎస్, సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్, భూ పరిపాలన, ఈ ఆఫీస్, పెట్టుబడుల ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, స్వర్ణాంధ్ర ఏ 2047 పది సూత్రాలు, లా అండ్ ఆర్డర్ తదితర అంశాలపై విపులంగా సమీక్షించనున్నారు.

## ఎంపీడీవో ఆఫీస్‌లో యునిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై శిక్షణ



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం రెండు సెషన్‌లలో “యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే”కి సంబంధించి మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.శ్రీనివాసులు, పరిపాలనాధికారి యస్.యన్.బి సత్యవేణి, డిప్యూటీ ఎంపిడివో జి.వి సత్యనారాయణ, ఎంవోటీ, మండలంలోని అన్గి గ్రామ సచివాలయాల పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్లు, గ్రామ సర్వేయర్లు, మహిళా సంరక్షణా కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్ ,హార్టీ కల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నిధులు దుర్వినియోగం అవాస్తవం

**- పంచాయతీ పాలకవర్గం, కార్యదర్శి ఆమోదం మేరకే బిల్లులు**

**- కిందిస్థాయి అధికారులు జిల్లా అధికారులకు వాస్తవ నివేదిక ఇవ్వలేదు**

**- సస్పెన్షన్ కు గురైన మల్లవరం సర్పంచ్ సంధి సుజాత ఆరోపణ**



**నరసాపురం,మేజర్‌న్యూస్:**ఇటీవల నిధుల దుర్వినియోగం ఆరోపణపై నాలుగు నెలలు సస్పెండ్ అయిన మండలంలోని మల్లవరం సర్పంచ్ సంధి సుజాత పలు ఆరోపణలు చేశారు. మంగళవారం గ్రామ కూడలిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడారు. తాను పదవి బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి సిబ్బంది జీ తబత్యాలు,ఇతర ఖర్చులు పంచాయతీ బోర్డు ఆమోదం మేరకు, పంచాయతీ కార్యదర్శి అనుమతితో ఖర్చు చేసామన్నారు. గత పాలకవర్గంలో జరిగిన అవినీతి,ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు నిలదీసినందుకు ప్రస్తుతపాలకవర్గంలోని కొంతమంది సభ్యులు కక్ష కట్టారన్నారు.లేనిపోని ఆరోపణలు చేసి మండల, డివిజన్ స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఫిర్యాదు పై సమగ్రమైన దర్యాప్తు జరపకుండా కొంతమంది మాటలు విని జిల్లా ఉన్నతాధికారులకు సరియైన నివేదిక ఇవ్వకపోవడం వల్ల సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు.

తనపై వచ్చిన ఆరోపణలు నిజమని అధికారులు భావిస్తే తీర్మానాలలో సంతకం చేసిన పాలకవర్గ సభ్యులు, ప్రభుత్వం, పంచాయతీకి మధ్య వారధిగా ఉన్న కార్యదర్శికూడాబాధ్యులు అవుతారన్నారు. తీర్మానంలో సంతకం పెట్టిన సభ్యులను, ప్రభుత్వ ఉద్యోగి అయిన పంచాయతీ కార్యదర్శులను వదిలిపెట్టి తనపై ఎలా చర్యలు తీసుకుంటారని ఆమె ప్రశ్నించారు. ఈ సందర్భంగా తీర్మానాల కాపీలను, నిధుల ఖర్చులను ఆమె విలేకరులకు అందజేశారు. కేవలం దళిత మహిళ ఈ పదవి లో ఉండకూడదనే ఉద్దేశంతో కొంతమంది చేసిన ఆరోపణలకు మండల డివిజన్ స్థాయి అధికారులు వత్తాసు పలికారని ఆమె అన్నారు. పంచాయతీలో రోజువారి జరిగే ఖర్చులు పంచాయతీ నిధుల నుండి వెంటనే విడుదల చేయడానికి కుదరదని,తన భర్త నరసింహారావు పెట్టుబడి పెట్టే వారన్నారు. పంచాయతీ తీర్మానం చేసిన అనంతరం ఆయనకు ఇవ్వవలసిన నిధులను జమ చేసాం అన్నారు. గత నాలుగు నెలలుగా టెండర్ పద్ధతిపై పంప్ ఆపరేటర్ను నియమించు కునేందుకు బోర్డు సభ్యులు అంగీకరించకపోవడంతో సుమారు లక్షల 70 వేలు సొంత నిధులు వెచ్చించి తాగునీరు, శానిటేషన్ తదితర అత్యవసర పనులు చేయించామన్నారు.

తన సస్పెన్షన్‌కు నిరసనగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గ్రామ కూ డలిలో టెంట్ వేసుకుని నిరసన తెలిపారు. ఎప్పుడు ఏ విచారణ చేసినా తాను సిద్ధంగా ఉన్నానని, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి తన పదవీకాలంలో పనిచేసిన కార్యదర్శులు, సంతకాలు చేసిన పంచాయతీ బోర్డు సభ్యులపై చర్యలు తీసుకోవాలని, సస్పెన్షన్ ను వెనక్కి తీసుకోవాలనిసుజాత కోరారు.

# పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ పూర్తి





**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా కానిస్టేబుళ్ల ఉద్యోగాలు పొందిన 5,757 మంది కానిస్టేబుళ్లకు సివిల్, ఏపీఎస్పీ కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారితో మంగళవారం రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్ర బాబు ఏ.పీ.ఎస్పీ 6వ బెటాలియన్ ప్రాంగణంలో సాయంత్రం 5 గంటలకు యువ గళం కార్యక్రమంలో నియామక పత్రాలను అందించే నేపథ్యంలో జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జిల్లాలో ఎంపిక కాబడిన సివిల్, ఏ.పీ.ఎస్పీ కానిస్టేబుళ్లు పురుష మహిళా అభ్యర్థులు 30 మంది ఎస్.సి.టి.పి.సి సివిల్ 116 మంది ఏ.పి.ఎస్.పి ఎస్.సి.టి.పి .సి మొత్తం 146 మంది వారి తల్లి దండ్రులులతో సహా వీరందరికీ జిల్లా పెదవేగి డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కాలేజీ నుండి 10 ఆర్.టి.సి బస్సులలో అభ్యర్థులతో పాటుగా వారి తల్లి దండ్రులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ సిబ్బంది తో రవాణా సదుపాయం కల్పించారు. జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు పర్యవేక్షణ చేశారు.ఈ కార్యక్రమంలో పెదవేగి డిటిసి డిఎస్పి ప్రసాద్ ఇన్స్పెక్టర్లు రామారావు ,ఆకుల రఘు ,ఆర్ఐ కృష్ణంరాజు, ఎస్ఐలు విజయ్ కుమార్, శంకర్,ఆర్ఎస్ఐలు, ఏ ఆర్ ఎస్ ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హ్యాకథాన్ పోటీల్లో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్న ఏపీ నిట్ విద్యార్థులు




**- విద్యార్థులను అభినందించిన ఇంచార్జ్ డైరెక్టర్, రిజిస్ట్రార్**

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ఇస్రో ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పోటీల్లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)కి చెందిన విద్యార్థుల బృందం అద్భుత ప్రతిభను కనబరిచి మూడో స్థానాన్ని కైవసం చేసుకోవటంతోపాటు రూ 50 వేల నగదు బహుమతిని అందుకుంది. 36 గంటలపాటు నిర్విరామంగా జరిగిన ఈ హ్యాకథాన్ పోటీలకు దేశంలోని ఐఐటీలు, ఎన్.ఐ. టీలు, పలు ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలల నుంచి పలు టీమ్ లు హాజరయ్యాయి. అయితే ఫైనల్ పోటీలకు 55 టీమ్‌లు అర్హత సాధించాయి. ఇందులో ఏపీ నిట్ కు చెందిన దక్షిణ లోకోవర్స్ టీమ్ ఒకటి. ఈ టీమ్‌లో మొహమ్మద్ నవీద్, బి.సంజయ్, జేకే సంతోష్, అరవ శివ తేజ సత్యశ్రీ, శ్రీహరి సతీష్, నిఖిత రెడ్డి సభ్యులుగా ఉన్నారు. వీరు ఇస్రో శాస్త్రవేత్తలిచ్చిన సమస్యకు, పరిష్కారాన్ని లూనాబాట్ - అటానామస్ నావిగేటింగ్ రోబో పేరుతో కంప్యూటర్లో సిమ్యులేషన్ చేయడంతోపాటు ప్రజంటేషన్ చేసి ఇస్రో శాస్త్రవేత్తలను మెప్పించారు. మూడో స్థానాన్ని దక్కించుకోవటంతోపాటు రూ 50 వేల నగదు బహుమతిని గుజరాత్ రాష్ట్ర మంత్రి రివాబా జడేజా చేతుల మీదుగా అందుకున్నారు. వీరికి మెంటార్లుగా ఆచార్యులు డాక్టర్ కార్తీక్ శేషాద్రి, డాక్టర్ శ్రీ ఫణి కృష్ణ కర్రి, డాక్టర్ కార్తికేయ శర్మ వ్యవహరించారు. విద్యార్థులకు ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ వీరేశ్ కుమార్, డాక్టర్ హిమబిందు, పలువురు విభాగాధిపతులు, ఆచార్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు వీరిని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని బహుమతులు గెలుచుకుని సంస్థ పేరు ప్రఖ్యాతలు నిలబెట్టాలని వారు సూచించారు. - రోబో ప్రత్యేకతలిలా -అంతరిక్ష యాత్రికులు వెళ్లలేని చంద్రమండలం వంటి ప్రదేశాలకుఈఅటానామస్ నావిగేటింగ్ రోబోను పంపించ వచ్చు.అక్కడ ఉష్ణోగ్రత, ఆక్సిజన్ ఉందో లేదో గుర్తించి ఆ సమాచారాన్ని తెలియజేస్తుంది. అడ్డంకులను ముందుగానే గుర్తించి సురక్షిత మార్గాలను వెతుక్కుని వెళ్తోంది. దారినికనుక్కుని మ్యాప్‌తనకుతానే తయారుచేసు కుంటుంది. ప్రమాదాలను ముందుగానే పసిగట్టి హెచ్చరికలను డాష్ బోర్డుకి పంపుతుంది. చిన్న చిన్న వస్తువులను గుర్తించి పట్టుకోవడానికి వీలుగా ఈరోబోకు ఆర్మ్‌ను కూడా అమర్చారు. సెన్సార్లు, కెమెరాలతో పాటుగాఆర్ఒఎస్2,గెజిబో సిమ్యులేషన్ సాఫ్ట్ వేర్ సహాయంతో నడిచేలా ఈ రోబో ను విద్యార్థులు తయారుచేయటం విశేషం.

# నరసింహుడు కి ప్రత్యేక పూజలు





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయానికి దత్తత దేవాలయమైన ఐ ఎస్ జగన్నాధపురం లో సుందరగిరి కొండపై స్వయం వ్యక్తిగా కొలువైన లక్ష్మీ నరసింహస్వామికి స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యోగశాలలో రిత్వికులు వేద మంత్రోచ్ఛనులతో సుదర్శన,నృ సింహ ధన్వంతరి,గరుడ, ఆంజనేయ, సుబ్రహ్మణ్య, ధన్వంతరి,హెూమాలను నిర్వహించారు.మూలవిరాట్ స్వామికి విశేష పంచామృత అభిషేకాలు, పంచ హారతులు నీరాజనం మంత్రపుష్పాలు జరిపారు.ఈ క్రమంలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించుకుని తీర్ధ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం 200 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# శ్రీ మద్ది ఆంజనేయస్వామికి నాగవల్లీ దళములుతో అష్టోత్తరం పూజలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** మండలంలోని గుర్వాయిగూడెం గ్రామం నందు శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దర్శనార్ధం చుట్టు ప్రక్కల గ్రామాల నుండే గాక సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో విచ్చేసి ఆలయము చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీ స్వామి వారికి అత్యంత ప్రీతీకరమైన తమలపాకులు (నాగవల్లీ దళములు)తో అష్టోత్తరం పూజలను, అన్నప్రాసనలు,వాహనం పూజలను ఆలయ అర్చకులచే నిర్వహించుకున్నారు. సాయంత్రం గం.5 వరకూ విచ్చేసిన సుమారు 2,227 భక్తులకు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన సత్రం నందు అన్నప్రసాద వితరణ జరిగింది. మంగళవారం దేవస్థానంనకు వివిధ సేవల రూపేణా రూ.2,53,844లు ఆదాయం వచ్చింది. శ్రీ స్వామి వారి దర్శనార్ధమై విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ సహాయ కమీషనర్,కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

## రైళ్లలో సీట్లు లేక అవస్థలు పడుతున్న ప్రయాణీకులు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** తీర ప్రాంత ప్రజలకు విజయవాడతో నిత్యం అనేక పనులు ఉంటాయి. చిరు వ్యాపారులు, అమరావతి రాజధాని కావడంతో వివిధ పనులపై వెళ్లే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. రైల్వే శాఖ ఇటీవల డబల్ లైన్‌ను అందుబాటులోకి తీసుకురావడంతో ఎక్కువ మంది రైలులో ప్రయాణించేందుకు ఇష్టపడుతున్నారు. కానీ ప్రయాణికులకు తగ్గట్టు విజయవాడ నుండి నరసాపురం వచ్చే సాయంత్రం ట్రైన్లో భోగిలు లేకపోవడం వల్ల తీవ్ర అవస్థలు పడుతున్నారు. చంటి పిల్లలతో ఆ తల్లులు పడే కష్టం వర్ణనాతీతం. కనీసం కింద కూర్చుండేందుకు కూడా అవకాశం లేకుండా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ఒక ట్రైన్‌లో ఎంతమంది ప్రయాణం చేయవచ్చు అనే అంచనాలు లేకుండా టికెట్లు ఇవ్వడం,విజయవాడ నుండి నర్సాపురం తక్కువ ట్రైన్ లు ఉండటం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం ఐదు గంటల 15 నిమిషాలకు బయలుదేరి విజయవాడ నుండి నరసాపురం వచ్చే ట్రైన్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ సమయంలో ఉండే ప్రయాణికులకు తగ్గట్టు బోగీలు పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు. రైల్వే శాఖ అధికారులు దృష్టి సారించి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

# రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా కాకర్ల,గెడ్డం




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘ రాష్ట్ర నాయకులు బేతాళ సుదర్శన్, అంగులూరి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కాకర్ల దొరబాబు అధ్యక్షతన స్థానిక కలెక్టర్ కాంపౌండు వెనుక గల ఏటిగట్టు వద్ద గల మాల భవన్ నందు మాల ఉద్యోగుల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు రిటైర్డ్ ఏసిటీ ఓ,ఎస్ సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు దాసరి రమేష్ ఆల్ ఇండియా అంబేద్కర్ అభ్యుదయ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు మెండెం సంతోష్ కుమార్,నగర డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు రిటైర్డ్ ప్రొఫెసర్ పాల్, చింతలపూడి దళిత నాయకులు కాకర్ల సత్యం మాస్టర్, బుచ్చిబాబు హాజరయ్యారు. సభకు హాజరైన వక్తలు మాట్లాడుతూ మాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులు, వివక్షతపై వివరిస్తూ వాటి పరిష్కారానికి మాల ఉద్యోగుల సంఘం చేస్తున్న పోరాటానికి తాము పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలియపరిచారు.

– జిల్లా నూతన కార్యవర్గం –జిల్లా నూతన కమిటీలో అధ్యక్షులుగా: కాకర్ల దొరబాబు ప్రధాన కార్యదర్శిగా గెడ్డం సుధీర్ ట్రెజరర్ గా కుర్మా ఆనంద్ సహాధ్యక్షులుగా గా జి రవికాంత్,కె బుచ్చిబాబు జె రాజారావు,బి కెనడీ సాంస్కృతిక కమిటీ అధ్యక్షులు గా కె నిర్మల కుమారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు అని ప్రకటించారుఇదే సమయంలో ఏలూరు నగరానికి నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు గౌరవ అధ్యక్షులుగా టిఎన్‌డివి ప్రసాద్ ఏలూరు నగర నూతన అధ్యక్షులుగా ఎమ్ బెనహర్‌ప్రధాన కార్యదర్శిగా ఏ సాయి రాజు ఆర్థిక కార్యదర్శిగా కిషోర్ నగర సహాధ్యక్షులుగా వి క్రాంతి జయ కుమార్ వి రామ మోహన్ డి జగదీశ్ టి దయాన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బేతాళ సుదర్శన్, రాష్ట్ర సహాధ్యక్షులు అంగులూరి సర్వేశ్వరావు పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు.

# నేడు ఆర్‌సిఎం కథీడ్రల్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు




**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు నగరంలోని ఆర్ సి ఎం కథీ డ్రల్ చర్చిలో బుధవారం సాయంత్రం 6 గంటలకు సెమీ క్రిస్మస్ వేడుకలు జరుగుతాయని చర్చి రెవ. ఫాదర్ ఐ.మైఖల్ అన్నారు. మంగళవారం సాయంత్రం చర్చిలో ఆయన మాట్లాడుతూ ఆర్.సి.యం ఏలూరు పీఠాధిపతి డాక్టర్ పొలిమేర జయరావు ముఖ్యఅతిథిగా విచ్చేస్తారన్నారు. అతిథులుగా యూత్ సర్వీసెస్ సీఈవో మైనారిటీ అసిస్టెంట్ డైరెక్టర్ కె.ప్రభాకర్‌రావు జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సూపరెంటెంట్ మూర్తి సెంట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మెర్సి, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానుయేల్ అబ్రహం మాస్టర్ విచ్చేస్తారన్నారు. సెమీ క్రిస్మస్ అనంతరం ముఖ్య అతిథి అతిథుల చేతుల మీదుగా ఏలూరు నగర గ్రామీణ ప్రాంత ఆర్ సి ఎం విచారణ పరిధిలో తొలిసారిగా నిర్వహించిన క్రిస్మస్ క్యారల్స్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. మొదటి బహుమతి 10వేల రూపాయలు, రెండో బహుమతి రూ.7వేలు, మూడో బహుమతికి రూ.5వేలు రూపాయలు నగదు బహుమతి అందజేస్తామన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని రెక్టర్ ఫాదర్ మైఖల్ కోరారు.

# సమస్యలు తక్షణ పరిష్కారానికి కృషి





**– ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బాలరాజు**

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** ఏ సమస్య ఉన్నా నా దగ్గరకు రండి మీ సమస్యను పరిష్కరిస్తాం. ప్రజా సమస్యల పరిష్కారం మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రజా సమస్యల వేదిక జనవాణి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మండలం నలుమూలల నుండి ప్రజలు వివిధ సమస్యలతో తరలివచ్చి తమ గోడును ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్‌కు మొరపెట్టుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓపిగ్గా విన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా నా దగ్గరకు రండి మీ సమస్య పరిష్కారం చేస్తామని తెలియజేశారు. గ్రామంలోని సమస్యలు మౌలిక సదుపాయాలు పరిష్కరించేందుకు జనవాణి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. సమస్యను 40 రోజుల్లో పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కువగా సిసి రోడ్లు పెన్షన్లు వంటి సమస్యలు వచ్చాయని వాటన్నిటిని పరిష్కరిస్తామన్నారు.

పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ కె.రాములు నాయక్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, జనసేన పార్టీ కార్యదర్శులు కరాటం సాయి, గద్దమనుగు రవికుమార్, ఎంపీడీవో కుంజా జ్యోతి, ఎంఈఓ బాబురావు,

## యూనిఫైడ్ కుటుంబ సర్వేపై శిక్షణా కార్యక్రమం



**కుక్కునూర్. మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో యూనిఫైడ్ కుటుంబ సర్వే గురించి మండల స్థాయి శిక్షణ కార్యక్రమం మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో నాగరాజు హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న యూనిఫైడ్ కుటుంబ సర్వే మండలంలో ఉన్నటువంటి పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది బుధవారం నుండి డోర్ టు డోర్ వెళ్లి వ్యక్తిగత కుటుంబ స్థాయి వివరాలు ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా 100శాతం నిర్వహించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో షరీఫ్ ( జీవిఎస్‌డబ్ల్యూ ) ఏఈ వీరస్వామి ఐ సి డి ఎస్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సెకండ్ ఏడీజే కోర్టు ఏజీపీ రవికి అభినందన సత్కారం



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు నగరానికి చెందిన ప్రముఖ న్యాయవాది కలపాల రవి సెకండ్ ఏడీజే కోర్టు ఏజీపీగా నియమితులు కావడంతో నేషనల్ దళిత జేఏసీ నాయకులు, న్యాయవాది పెరికె వరప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు.కోర్టు సెంటర్‌లో మంగళవారం ఏజిపి రవిని న్యాయవాద మిత్రులు శాలువాలు కప్పి, పూల బొకేలు అందించి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సత్కార కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, నేషనల్ దళిత జేఏసీ నాయకులు అభినందించారు. కార్యక్రమంలో అడ్వకేట్స్ కమిడి.మోహన్ చంద్ర,మద్దాల. గోపాలరావు, మద్దాల వాసుదేవరావు, జుజ్జువరపు. ప్రసాదరావు, మట్ట విద్యార్థి, మట్ట విద్యాసాగర్, మందపల్లి లోహిత్, దొండపాటి రవి శేఖర్, జాతీయ సీనియర్ దళిత జాతీయ సీనియర్ నాయకులు డా.పొలిమేర హరి కృష్ణ , బిఎస్పి జిల్లా అధ్యక్షులు సిర్రా భరత్ , నార పాము కిషోర్, ,ఎస్సీ నాయకులు, అడ్వకేట్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రతిభకు తగువిధంగా విద్యను అభ్యసించాలి





**మండవల్లి /క్రైకలూరు, మేజర్ న్యూస్,** విద్యార్థులు ప్రతిభకు తగువిధంగా విద్యను అభ్యసిస్తే ఖచ్చితంగా ఉన్నత శిఖరాలను చేరుకోగలరని మానవత సంస్థ ఉమ్మడి కృష్ణాజిల్లా క్యారియర్ గైడెన్స్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ సూదా బత్తుల విజయ్ కుమార్ అన్నారు. మండవల్లి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కోనపరెడ్డి బాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో లోకుమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి వెంకటేశ్వరరావు అధ్యక్షతన 9,10వ తరగతి విద్యార్థులకు క్యారియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమంఈ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వారి ప్రతిభ కీలకము దీనిని అనుసరించి ఉన్నత విద్య, ఉద్యోగ, వృత్తి, వ్యాపార పారిశ్రామిక, వ్యవసాయ, స్టార్టప్ ,అనేక రకాల రంగాలలో గల అవకాశాలో తర్ఫీదు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 2024-25 విద్యా సంవత్సరంలో ఆరు 7,8,9 తరగతులలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ప్రశంసా పత్రాలు,మెమెంటోలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండవల్లి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ గుడివాడ గణేష్, డైరెక్టర్ బొల్లింపల్లి కృష్ణారావు, ఎస్. సిద్ధార్థ్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డిజిటల్ గోల్డ్ పెట్టుబడులపై జాగ్రత్త : ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు,మేజర్ న్యూస్:** డిజిటల్ బంగారం పేరుతో కొన్ని సంస్థలు స్వీకరిస్తున్న పెట్టుబడుల భద్రతపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సందేహం వ్యక్తం చేశారు. దీనిపై లోక్ సభలో ఎంపీ అడిగిన ప్రశ్నకు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమాధానమిస్తూ.. సెక్యూరిటీ మార్కెట్ పరిధిలోని పెట్టుబడిదారులకు ఉండే రక్షణ విధానాలు డిజిటల్/ఆన్ లైన్ ప్లాట్ ఫామ్‌లు నిర్వహించే బంగారం పెట్టుబడులకు లేవని తెలిపారు. స్టాక్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కూడా వీటికి బాధ్యత వహించదని మంత్రి స్పష్టం చేశారు. 2020 నుంచి ఇప్పటివరకూ దేశవ్యాప్తంగా డిజిటల్ గోల్డ్ పెట్టుబడులపై జాతీయ వినియోగదారుల సేవాకేంద్రానికి అందిన ఫిర్యాదుల వివరాలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు స్పందించిన కేంద్ర మంత్రి.. డిజిటల్ గోల్డ్ పై గత ఆరేళ్లలో దేశ వ్యాప్తంగా 371ఫిర్యాదులు అందాయని, ఈ ఫిర్యాదులు అందిన రాష్ట్రాల్లో మొత్తం 38 ఫిర్యాదులతో ఢిల్లీ మొదటి స్థానంలో ఉండగా 17 ఫిర్యాదులతో ఏపీ 9వ స్థానంలో ఉందని వెల్లడించారు.

– అమెరికాకు ప్రత్యామ్నాయంగా యూరప్,రష్యా మార్కెట్ –

ఇటీవల అమెరికా విధిస్తున్న భారీసుంకాల ప్రభావంపై అంచనా వేసేందుకు పారిశ్రామికవేత్తలు, వివిధ ఆర్థిక సంస్థలతో చర్చిస్తున్నట్లు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. భారతీయ ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. కేంద్ర మంత్రి ఇచ్చిన వివరాల ప్రకారం, భారతదేశం నుంచి అమెరికాకు ఎగుమతుల పరిమాణం 2023 ఏప్రిల్ – నవంబర్లో 278.80 బిలియన్ డాలర్లు ఉండగా ఇదేకాలానికి 2024లో 284.60 బిలియన్ డాలర్లుగా, 2025 ఏప్రిల్ – నవంబర్ లో 292.07 బిలియన్ డాలర్లుగా నమోదయింది. అంటే స్వల్పంగా వృద్ధి నమోదు అయినట్టు తెలుస్తుంది. ఆక్వా ఉత్పత్తులకు సంబంధించి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేకంగా ప్రశ్నించగా.. భారతదేశం నుంచి గత ఏడాది ఏప్రిల్– నవంబర్లో 4.95 బిలియన్ డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తిల ఎగుమతి జరగగా 2025 ఏప్రిల్ – నవంబర్ మధ్య 5.75 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగినట్లు మంత్రి తెలిపారు.

# విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలి





**– ఎస్వికెపి సెక్రటరీ ,కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు**

**పెనుగొండ, మేజర్ న్యూస్:** విద్యార్థులు చిన్నతనం నుంచే సైన్స్‌పై ఆసక్తి పెంచుకొని భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎస్వికెపి కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు ఆకాంక్షించారు. పెనుగొండ మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను మంగళవారం ఎస్వికెపి పితాని వెంకన్న జూనియర్ కళాశాల ప్రాంగణంలో కళాశాల అధ్యక్షులు తాడి నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామచంద్రరాజు మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తిని పెంపొందించడానికి, వారిలోని సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందని అన్నారు.ఇళ్లలో శాస్త్రీయంగా పరిశోధనలు చేసుకోవడానికి సైన్స ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎస్వికెపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వింటూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి వేంకట రామ సూర్య నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లోని మేధస్సు వికసించాలి.

వారు జ్ఞాన సంపన్నులుగా ఎదగాలి. జిల్లాస్థాయి ప్రదర్శనకు తొమ్మిది ప్రాజెక్టులను న్యాయనిర్ణేతలు ఎంపిక చేశారు.న్యాయనిర్ణేతలుగా కళాశాల లెక్చరర్స్ కె.సత్య శ్రీనివాసు, కె.సోనీ కుమారి,ఎం.గణేష్ గుప్తా ,కె.రూత్, ఎం.కనక దుర్గ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 డి.సుభాకర్ రావు,ఎంఈఓ 2 పి.రామ కృష్ణ,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ గంగానమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి దుర్గేష్






**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక ఆదివారపు పేటలో మంగళవారం అత్యంత వైభవంగా జరుగుతున్న దక్షిణపు వీధి, పడమర వీధి త్రిదేవి పీఠం శ్రీ గంగానమ్మ, శ్రీఆది మహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ, శ్రీ పోతురాజు బాబు గార్ల జాతర మహోత్సవాన్ని తిలకించి, రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ పాలకవర్గం, వేద పండితులు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవార్లకు పట్టు వస్త్రాలను మంత్రి సమర్పించారు. ఏలూరు సంస్కృతిలో భాగమైన జాతర మహోత్సవంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాలను మంత్రి సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథంలో మరింతముందుకెళ్లాలని,ప్రజలంతాసుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆనందాలతో విలసిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.మంత్రితో పాటు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), నగరపాలకసంస్థ మేయరు షేక్‌నూర్జహాన్,ఏపివడ్డీలు కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, ఏపియస్ ఆర్టీసీ విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దబోయిన వాణిశివ ప్రసాదు, ఏయంసి చైర్మన్ మామిడిపల్లి పార్థసారథి, నగరపాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ కిషోర్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టరు కె.వాణిశ్రీ, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, పట్టణ ప్రముఖులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కోడి కత్తులు తయారు చేస్తున్న వ్యక్తి అరెస్ట్




**చాట్రాయి,మేజర్‌న్యూస్:** మండలంలోని సూరంపాలెం గ్రామానికి చెందిన లక్ష్మణ్ బాబు అనే వ్యక్తి కోడి కత్తులు తయారు చేస్తున్నట్లు సమాచారం అందగా అరెస్టు చేసినట్లు ఎస్సై డి రామకృష్ణ తెలిపారు. లక్ష్మణ్ బాబు వద్ద నుండి 750 కత్తులు, కత్తులు తయారీకి ఉపయోగించే మోటారును మధ్యవర్తుల సమక్షంలో సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

## ఇన్ చార్జి అధికారులతో ఖాళీ పోస్టులు భర్తీ



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్** పోలవరం నియోజకవర్గంకు సంబంధించిన కీలక అభివృద్ధి కార్యక్రమాల శాఖలకు చెందిన అధికారుల పోస్టులు గత కొంతకాలంగా ఖాళీగా ఉన్నాయి. వాటిని ఇప్పుడు ఇతర ప్రాంతాల నుంచి అధికారులను డిప్యూ టేషన్ పై ఇన్–చార్జిలుగా నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు అదేశాలు జారీచేశారు. కొయ్యలగూడెం పంచాయతీ రాజ్ సబ్–డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పోస్టు గత కొద్ది నెలలుగా ఖాళీగా ఉంది. గతంలో ఒక అధికారిణి ఇన్–చార్జ్ గా నియమించారు.ఆ తరువాత ఇప్పుడు గోపాలపురం పంచాయతీ రాజ్ సబ్–డివిజన్ డీఈఈ ఎన్.వెంకటలక్ష్మిని కొద్దిరోజుల క్రితం ఇన్–చార్జి డీఈఈగా ఉన్నతాధికారులు నియమించారు. ఆవిడ ఇటీవలే బాధ్యతలు స్వీకరించడంతో ఇక్కడి డీఈఈ పోస్టు భర్తీ అయ్యింది. ఈ సబ్–డివిజన్ పరిధిలో కొయ్యలగూడెం, పోలవరం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, ద్వారకాతిరుమల మండలాలకు చెందిన ఏ.ఈలు ఉన్నారు. ఈ మండలాల్లో మూడు మండలాలకు ఏ.ఈ పోస్టులు కూడా గత కొంతకాలంగా ఖాళీగానే ఉన్నాయి.వాటికి ఈ సబ్–డివిజన్ లోని మిగిలిన మండలాల ఏఈలు ఇన్–చార్జిలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సబ్–డివిజన్ కార్యాలయంలో డ్రాఫ్ట్ మెన్ పోస్టు కూడా గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉంది.ఇదిలా ఉండగా,గ్రామీణ తాగునీటి సరఫరా (ఆర్.డబ్ల్యూ.ఎస్) శాఖకు చెందిన నియోజకవర్గ సబ్–డివిజన్ కార్యాలయం కూడా ఇక్కడే ఉంది. ఈ కార్యాలయంలో స్థానిక కొయ్యలగూడెం ఏ.ఈ., ఆర్.డబ్ల్యూ.ఎస్ డిప్యూటీ ఈ.ఈ.,లపై గత 4వ తేదీన అవినీతి నిరోధక శాఖ అధికారులు వలపన్ని పట్టుకున్నారు.

ఫలితంగా వారిద్దరూ సస్పెండ్ అయ్యారు.తాజాగా ఇక్కడి డిప్యూటీ ఈ.ఈ., పోస్టులో తాడేపల్లిగూడెం మండలానికి చెందిన ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈ.రామారావును పూర్తి అదనపు బాధ్యతలతో కొయ్యలగూడెం డీ.వై.ఈ.ఈ.గా ఉన్నతాధికారులు నియమించారు. ఆయన ఈ నెల 15వ తేదీన ఇక్కడి పదవీబాధ్యతలు స్వీకరించారు. సస్పెండైన ఏ.ఈ. స్థానంలో ఇంకా ఎవరినీ నియ మించలేదు. ఈ సబ్–డివిజన్ పరిధిలో పోలవరం నియోజకవర్గంలోని కొయ్యలగూడెం, పోలవరం, బుట్టాయ గూడెం, జీలుగుమిల్లి, టి.నరసాపురం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు ఉన్నాయి.

ఈ ఏడు మండలాల్లో మూడు మండలాలలకు ప్రస్తుతం ఏ.ఈ.లు లేరు.ఇతర మండలాలకు చెందిన ఏ.ఈ.లే ఇన్–చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మంగళవారం డిఈఈ రామారావు మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తాను సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించానని, మరో రెండురోజుల్లో ఈ 7 మండలాల్లోని తాగునీటి సరఫరా పథకాల గురించి తెలుసుకొని, అవసరమైన చర్యలు చేపడతానని చెప్పారు.